తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం
18 జూలై 2024
పేజీలు : 08




# రుణమాఫీ @ కండీషన్స్ అప్లయ్



- రైతు సహకార సంఘాల ద్వారా రైతుల రుణాలపై అంచనా
- ప్రత్యేక అప్లికేషన్ సాయంతో అర్హుల వివరాలు నిక్షిప్తం
- బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం
- నగదు పక్కదారి పట్టకుండా పక్కా ప్రణాళికలు
- తొలి విడత లో జిల్లా వ్యాప్తంగా 27542 మంది... బయ్యారం మండలంలో 1405 మందికి లబ్ది

**బయ్యారం, జూలై 17(జనంసాక్షి):** అన్నదాతలు ఎప్పుడెప్పుడా అని ఆశగా ఎదురు చూస్తున్న రుణమాఫీకి సమయం ఆసన్నమైంది. ఆగష్టు 15 లోగా రైతుల రెండు లక్షల రుణమాఫీ చేసేందుకు తెలంగాణ సర్కార్ సర్వసన్నద్ధమయ్యింది. అందుకు సంబంధించిన రైతుల జాబితాను బ్యాంకర్లు సిద్ధం చేశారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లాలోని జిల్లా సహకార సంఘాల పరిధిలోని డీసీసీబీ, ఎస్బీఐ బ్యాంకుల్లో రూ.2 లక్షల లోపు పంట రుణం తీసుకున్న రైతుల వివరాలను అధికారులు సేకరించారు.ఆయా బ్యాంకుల రికార్డుల ఆధారంగా రైతుల వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేశారు. ఎట్టకేలకు రుణమాఫీపై కదలిక రావడంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఆగస్టు 15వ తేదీలోగా రూ.2 లక్షల పంట రుణాన్ని మాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 వరకు తీసుకున్న రుణాలను మాఫీ చేసేందుకు జిల్లా యంత్రాంగం ఇప్పటికే కసరత్తు పూర్తి చేసింది.

ప్రత్యేకంగా రూపొందించిన యాప్ లో వివరాలను నమోదు చేశారు. ఆయా సంఘాల పరిధిలో రూ.2 లక్షల లోపు పంట రుణాలు తీసుకున్న రైతులు ఎంతమంది ఉన్నారనే విషయంపై డీసీసీబీ,ఎస్బీఐ రికార్డుల ఆధారంగా వివరాలు సేకరించి యాప్ లో నమోదు చేశారు.

ప్రతీ సంఘం పరిధిలో 300-400 మంది రైతులు ఉన్నట్లు గుర్తించి ప్రభుత్వానికి నివేదించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని సహకార సంఘాల పరిధిలో డీసీసీబీ, ఎస్బీఐ ద్వారా రూ.2 లక్షల లోపు పంట రుణాలు తీసుకున్న రైతుల వివరాలను సేకరించి ప్రత్యేక యాప్ లో నమోదు చేశారు. రుణమాఫీ రైతుల వివరాలు నేరు గా ప్రభుత్వానికే వెళ్తాయని చెప్పారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ప్రత్యేక యాప్ లో అప్ లోడ్ అయిన రైతుల రెండు లక్షల వరకు రుణమాఫీ కానుంది. తొలి విడత ఒకలక్ష మాత్రమే మాఫీ అనే వార్తలు, రేషన్ కార్డు ప్రామా ణికం వంటి నిబంధనలు రైతు రుణమాఫీ విషయం లో సరికొత్త మార్గదర్శకాలు కాస్త రైతులను ఇబ్బంది పెట్టే విధంగా ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

## సంబరాలు జరుపుతాం



గురువారం రోజు రైతు వేదిక ల్లో రుణమాఫీ లబ్దిదారులతో సంబరాలు జరుపనున్నామని, ఈ కార్యక్రమానికి హాజరుకానున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు,ప్రజాప్రతినిధులు హాజరవుతారని ఆయన తెలిపారు. రుణమాఫీ నిధులు పక్కదారి పట్టకుండా బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలు ప్రభుత్వం ఇచ్చిందని, రుణమాఫీ కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ఇతర ఖాతాల్లో జమ చేసుకుంటే బ్యాంకర్ల పైన కఠిన చర్యలు తప్పవని కాబట్టి రైతు లెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు.

**కాంగ్రెస్ పార్టీ బయ్యారం గ్రామ శాఖ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి**

# ఆహ్లాదం...ఆలస్యం

- అసంపూర్తి నిర్మాణంలో సందర్శకుల రాకతో పనులు ఆలస్యం
- నిర్మాణ సమయంలో సందర్శకులకు ప్రవేశం లేదని నోటీసులు పెట్టిన ఫలితం లేదు
- విజ్ఞానం.. ఆహ్లాదం.. ఆరోగ్యం కోసం వారం రోజుల్లో ప్రారంభం కానున్న పార్క్





**దేవరకొండ, జులై 17 (జనం సాక్షి) :** ప్రజలకు ఆహ్లాదం, మానసిక ప్రశాంతత కల్పించడానికి,ప్రకృతి ఆహ్లాదాన్ని ఆకర్షణీయమైన అనుభూతులను కుటుంబ సమేతంగా ఆస్వాదించేందుకు ఏర్పాటు చేస్తున్న దేవరకొండ ఖిల్లా పార్క్ పూర్తి నిర్మాణం కాకముందే నిత్యం సదర్శకులు గేట్లు మరియు గోడలు దూకి లోనికి ప్రవేశిస్తున్నారని, పనులు జరిగే సమయంలో సందర్శకులు రావడం వల్ల అభివృద్ధి, నిర్మాణ పనులకు ఆటంకం కలుగుతుందని మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి తెలిపారు. నిర్మాణ చివరి దశ పనులు సాగుతున్న సమయంలో పార్కుకి కుటుంబ సభ్యులతో కలిసి సందర్శకులు రావడంతో ఆటంకులు మరియు నిర్మాణానికి ఆలస్యం అవుతుందని వెల్లడించారు. పిల్లలకు పార్కులో ఆడుకునేందుకు రకరకాల వస్తువులు అందుబాటులో ఉన్నాయని, కేవలం మరో వారం రోజుల్లో పార్క్ ఉపయోగంలోకి వస్తుందని, కేవలం మొక్కలు పెట్టే పనులు మిగిలి ఉన్నాయని అన్నారు. పార్క్ పూర్తి నిర్మాణం అయ్యాక సందర్శకులు రావాలని, నిర్మాణ సమయంలో రాకూడదని నోటీసు బోర్డులు పెట్టిన పట్టణ ప్రజలు వాటిని చెవిపెడన పెడుతూ హెచ్చరికలను ధిక్కరిస్తున్నారని వాపోయారు. నిర్మాణ పనులు జరుగుతున్న సందర్భంగా పార్కులో అక్కడక్కడ ఇనుప ముక్కలు, టైల్స్ రాళ్లు గాజుపెక్కులు చిన్నపిల్లల కాళ్లకు గుచ్చుకొని గాయాలయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. పార్క్ పూర్తి నిర్మాణం అయ్యాక పోలీస్ మరియు మున్సిపల్ శాఖ బందోబస్తును ఏర్పాటు చేసి, నిబంధనలకు విరుద్ధంగా పార్కులో మందుబాబులు, ఆకతాయిలు, సందర్శకులకు ఇబ్బంది కలిగించే పనులు చేస్తే సహించబోమని, అటువంటి వారిపై తగిన చర్యలు ఉంటాయని వెల్లడించారు. సాయంకాలం వేళ కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరంగా గడపాల్సిన పార్క్ కి కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క సందర్శకులపై ఉందని గుర్తు చేశారు.

# జిల్లాలో 22 వేల 61 మందికి లక్ష రుణమాఫీ

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి..
- నేడు రైతు వేదికల వద్ద రైతులతో సంబరాలు..



**వరంగల్ ప్రతినిధి, జులై 17(జనంసాక్షి) :** ఈ నెల 18 న లక్ష రూపాయల వరకు మొదటి విడతలో రైతులకు రుణమాఫీ చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన క్రమంలో వరంగల్ జిల్లాలోని 13 మండలాల రైతు వేదికల వద్ద 18వ తేదీన సాయంత్రం 4 గంటలలోపు రైతుల రుణ ఖాతాల్లో సొమ్ము జమ చేస్తూ అదే రోజు రైతు వేదికల్లో సంబంధిత మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ల సమక్షంలో రైతు రుణమాఫీ లబ్ధిదారులతో సంబరాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ ఖిలా వరంగల్ మండలంలోని బొల్లికుంట రైతు వేదికలో పాల్గొంటారని, నర్సంపేట రైతు వేదిక వద్ద శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, వర్ధన్నపేట రైతు వేదికలో శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు పాల్గొంటారని అన్నారు. మొదటి విడతలో లక్ష రూపాయల వరకు రుణం గల 22 వేల 61 మంది లబ్ధిదారులు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. చెన్నారావుపేట మండలంలో 1296 మంది రైతులు, దుగ్గొండి మండలంలో 1900, గీసుకొండ మండలంలో 1387, ఖానాపూర్ మండలంలో 1297, ఖిలా వరంగల్ మండలంలో 345 వరంగల్ మండలంలో 73, నర్సంపేట మండలంలో 2049, నెక్కొండ మండలంలో 2648, పర్వతగిరి మండలంలో 2550 రాయపర్తి మండలంలో 2909 సంగం మండలంలో 1957 వర్ధన్నపేట మండలంలో 1831 మంది లబ్ధిదారులు ఉన్నారని కలెక్టర్ అన్నారు. లబ్ధిదారుల వివరాల సమాచారం సంబంధిత ప్రజాప్రతినిధులకు, రైతులకు అందజేయడం జరిగిందని తెలిపారు.నిధులు పక్కదారి పట్టకుండా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. రుణమాఫీ కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ఇతర ఖాతాలో జమ చేసుకుంటే బ్యాంకర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

# అధికారులు నిత్య పర్యవేక్షణ చేయాలి

● రామన్నగూడెం గోదావరి కరకట్ట ను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు....

**ఏటూరునాగారం, జులై 17(జనంసాక్షి) :** రెండు రోజులుగా వానలు కురువడం వలన మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో వాగులు వంకల్లోకి వరద నీరు భారీగా చేరుతుందిని, ఏటూరునాగారం గోదావరి తీర లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నది తీర ప్రాంత ప్రజలు, జాలర్లు చాపల వేటకు ఎవరు వెళ్ళవద్దని ఏటూరునాగారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు పిలుపునిచ్చారు. మండలంలోని రామన్నగూడెం గోదావరి కరకట్టను బుధవారం మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చిటమట రఘు మాట్లాడుతూ ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని తుపాకులగూడెం వద్ద సమ్మక్క సారక్క బ్యారేజీ 52 గేట్లు ఎత్తివేయడం జరిగింది అన్నారు. గత రెండు రోజులుగా వానలు కురుస్తుండడంతో సమ్మక్క సాగర్ లోకి వరద నీరు భారీగా చేరుతుంది లోతట్టు ప్రాంత



ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా ముందస్తు చర్యలు సంబంధిత శాఖ అధికారులు అధికారులు నిర్ణయాలు ప్రజలకు ప్రయోజనం కలిగేలా మానవీయ కోణంలో ఉండాలని, నిత్యం కరకట్ట పర్యవేక్షణ బాధ్యతలు అధికారులు తీసుకోవాలని, ప్రజలు ఎప్పుడూ గుర్తు పెట్టుకునేలా అధికారులు సేవలు అందించాలని కోరారు. రాష్ట్రంలో బుధవారం భారీగా, గురువారం నుంచి మూడు రోజులపాటు భారీ నుంచి అతి భారీగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఆరెంజ్ రంగు హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా తూర్పు, ఉత్తర తెలంగాణ జిల్లాలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ములుగు జిల్లాల్లో ఎక్కువగా వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. ఈదురు గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగి పడటం, విద్యుత్ సరఫరా స్తంభించడం, లోతట్టు ప్రాంతాల్లో వరద ముంపు ఏర్పడటం వంటివి జరగవచ్చని ప్రతి ఒక్కరు ముందస్తు జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని, వచ్చే మూడు రోజులు ములుగు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదవుతాయని,జిల్లాల్లో భారీగా వానలు పడే అవకాశం ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముక్కెర లాలయ, ఏటురు నాగారం బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి వావిలాల నరసింహారావు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరు బాలరాజు, యూత్ మండల అధ్యక్షుడు గద్దల నవీన్, నాయకులు గంపల శివకుమార్, పోలెబోయిన గోపాల్, గార మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి. సీతక్క చిత్రపటాలకు పాలాభిషేకం

● ఏటూరునాగారం నందు బస్ డిపో ఏర్పాటుకు నిధులు కేటాయించిన మంత్రి సీతక్క.



**ఏటూరు నాగారం, జులై 17(జనంసాక్షి):** మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బుధవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ములుగు జిల్లా ఏటూరునాగారం అభివృద్ధి ప్రదాత మంత్రి సీతక్క, నాలుగు వందల కోట్లతో ములుగు జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ అంతర్గత రోడ్లు, ములుగు జిల్లా కేంద్రంలో మోడల్ బస్టాండ్ నిర్మించుటకు, ప్రతి మండలంలో సంక్షేమ భవనాలు నిర్మించుటకు నిధులు తెచ్చిన సీతక్క కి, నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భముగా కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మైనార్టీ అధ్యక్షులు అయూబ్, మండల అధ్యక్షుడు చిటమట రఘు, జెడ్పీటీసీ నామ కరం చందు, జిల్లా కార్యదర్శి గుడ్లు దేవేందర్ మాట్లాడుతూ ములుగు జిల్లా కేంద్రంలో మోడల్ బస్టాండ్ నిర్మాణానికి, ములుగు నియోజకవర్గంలోని అంతర్గత పిఆర్, ఆర్ అండ్‌బీ రోడ్లు మంజూరు కోసం, అలాగే ప్రతి మండలం నందు సంక్షేమ భవనాల కోసం నాలుగు వందల కోట్లు తెచ్చిన సీతక్కకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కనకదుర్గ ఆలయంలో తొలి ఏకాదశి పూజలు



**స్టేషన్ ఘన్పూర్, జులై 17 , ( జనం సాక్షి ) :** మండలంలోని తాటికొండ గ్రామంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో తొలి ఏకాదశిని పురస్కరించు కొని అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు ఆధ్వర్యం లో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకు న్నారు. ఈకార్యక్రమంలో పండుగ రాజేశ్వర్, కనకయ్య, బుచ్చయ్య, రవి, రాజు,కుల సంఘాల పెద్దలు,యూత్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ గణన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

● రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాండ్ల దేవేందర్



**స్టేషన్ ఘన్పూర్, జులై 17 (జనం సాక్షి) :** బీసీ కుల గణన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షుడు గాండ్ల దేవేందర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇన్చార్జ్ గంటే ఉపేందర్ యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరులసమావేశంలో గాండ్ల దేవేందర్ మాట్లా డుతూ బీసీలకు నామినేటెడ్ పదవుల్లో, కార్పోరేషన్ పదవుల్లో అవకాశం కల్పించాలని అన్నారు. బీసీలను ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వాడుకుంటున్నారు తప్ప రాజకీయంగా ఎదగనివ్వడం లేదు అన్నారు. తెలంగాణ రాష్ట్రములో బీసీ కుల గణన చేపట్టి బీసీ ల జనాభా లెక్కల ప్రకారం విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్తో తెలం గాణ రాష్ట్ర వ్యాప్తంగా 10 ఉమ్మడి జిల్లా కేంద్రాలలో సమగ్ర కుల గణన సాధన యాత్ర సభలు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ కుల సంఘం జేఏసీ ముఖ్య నాయకుల ఆధ్వర్యం లో సమగ్ర కుల గణన సాధన యాత్ర కొనసాగుతుంద ని అన్నారు దీనిలో భాగంగా ఈ నేల 18వ తేదీన 11 గంటలకు హన్మకొండ హంటర్ రోడ్లోని ప్రకృతి చికిత్సా లయం పక్కన సత్యం కన్వెన్షన్ హాల్ (గౌడ హాస్టల్ భవనం) లో సమగ్ర కుల గణన సాధన యాత్ర సభను బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సభకు వరంగల్ ఉమ్మడి జిల్లాలోని బీసీ సంక్షేమ సంఘం నాయకులు, బీసీ కుల సంఘాల నాయకులు తప్పకుండ హాజరై ఈ సభను విజయవంతం చెయ్యా లని కోరారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇన్చార్జ్ గంటె ఉపేందర్ యాదవ్,నాయ కులు యాతం గణేష్, ఏశ బోయిన మల్లేష్, ముక్కెర శ్రవణ్, రమేష్, కుమార్, రాజన్ బాబు, వంశీ తదితరు లు పాల్గొన్నారు.

## ఘనంగా పండుగ సాయన్న జయంతి



**స్టేషన్ ఘన్పూర్ , జులై 17 , (జనం సాక్షి ) :** మండల కేంద్రంలోని శివునిపల్లి గ్రామంలో ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గోరంట్ల యాదగిరి ముదిరాజ్ అధ్యక్షతన పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. పండుగ సాయన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోరంట్ల యాదగిరి మాట్లాడుతూ శాసన మండలి డిప్యూటీ చైర్మెన్,తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు నిర్వహించడం జరుగు తుందని అన్నారు. ఆయన ఆశయాలను, ఆయన ప్రేరణను, స్మరించుకుంటూ ముదిరాజ్ జాతి సమగ్రాభివృద్ధికి యువత పాటు పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ఉపాధ్యక్షుడు పిట్టల అనిల్, ప్రధాన కార్యదర్శి శాగ సురేష్, సహాయ కార్యదర్శి రేగుల రాకేష్, ప్రచార కార్యదర్శి పిట్టల రాకేష్, కోశాధికారి భూర్ణ రాజశేఖర్, ఆర్గనైజర్లు నీల శివలింగం, పిట్టల రమేష్, సభ్యులు బూర్ల తిరుపతి, దారం నాగరాజు, రేగుల శ్రీకాంత్ తది తరులు పాల్గొన్నారు.

# రంగశాయిపేటలో ఘనంగా బీరన్న బోనాలు

● హాజరైన దేవాదాయ ధర్మాదాయ,అటవీ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

**వరంగల్ బ్యూరో, జూలై 17 (జనం సాక్షి) :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని రంగశాయిపేటలో తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా బుధవారం కురుమ కులస్థులు బీరన్న బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఉపవాస దీక్షభూని భక్తిశ్రద్ధలతో బీరన్న స్వామికి బోనాలు సమర్పించారు. ప్రతి ఇంటి నుండి బోనమెత్తి ఊరేగింపుగా బీరన్న ఆలయానికి చేరుకొని బోనం సమర్పించారు. యువకులు పోతరాజు వేషధారణలో డోలు వాయిద్యాలతో రకరకాల విన్యాసాలతో రంగశాయిపేట వీధులలో ఊరేగింపుగా గుడికి చేరారు. ఈ విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఆలయంలో బీరన్నలు గొర్రె పిల్లతో గావు పట్టారు. గావుపట్టిన రక్తాన్ని భక్తులు నుదుట తిలకంగా పెట్టుకున్నారు. ఇంకా నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, గోపాల నవీన్ రాజ్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, పిఏసిఎస్ చైర్మన్ కేడల జనార్దన్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, మాజీ కార్పొరేటర్ కొంతం తార మోహన్, వరంగల్ తూర్పు బిజెపి నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్, డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి అర్జున్, కర్నె రవీందర్, జగిత్యాల జిల్లా జడ్జి కంచె ప్రసాద్, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వరంగల్ కాశిబుగ్గలో వైభవంగా బీరన్న బోనాలు



**వరంగల్ ఈస్ట్, జులై 17(జనం సాక్షి)**వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని కాశిబుగ్గ లో కురుమల ఆరాధ్య దైవమైన బీరన్న బోనాలను తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు . ప్రతి ఏటా అత్యంత వైభవంగా బోనాల పండుగలు నిర్వహిస్తూ తమ కుల దైవాన్ని కొలుస్తున్న కురుమలు ఈసారి కూడా మరింత గొప్పగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేసి గొప్పగా నిర్వహించినట్లు ఆలయ కమిటీ తెలిపింది బీరన్న బోనాల ఉత్సవాలకు వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే మంత్రి కొండా సురేఖ హాజరయ్యారు ఈ సందర్భంగా బోనాలు ఎత్తుకొని కురుమ కులస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా ఒంటిగంటకు ప్రారంభం కాగా మధ్యాహ్నం రెండు గంటలకు గొర్రెను గావు పట్టే కార్యక్రమం ఏర్పాటు చేశారు. సుమారు 60 నుంచి 70 మంది మహిళలు బోనాలతో ఆలయానికి వచ్చారు . ఈ బీరన్న బోనాలు ఉత్సవాలకు బీరన్న పూజారులు సుమారు 25 మంది తమ విన్యాలసాలతో ఆకట్టుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గుడి కమిటీ బాధ్యులు అధ్యక్షులు కంచ సంపత్, గౌరవ అధ్యక్షులు కంచ సారయ్య, గౌరవ సలహాదారు కంచ కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు గౌడ నర్సింగం, కార్యదర్శి కంచ సంపత్, కోశాధికారి అల్లే రామ్మూర్తి సహాయ కార్యదర్శి కంచ రవి,తోపాటు కంచ రమేష్, అల్లే సంపత్, కంచ రఘుపతి, కంచ చంద్రమౌళి, దయ్యాల ప్రభాకర్, అలాగే గౌడ మల్లేశం, సవాయి శ్రీనివాస్, తోపాటు పూజార్లు బండారిమొగిలి,,నరిగె రాజు, మొదలైన వారు బోనాల ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని రకాల సహాయ సహకారాలు ఏర్పాటు అందించారు ఈ ఉత్సవాలకు ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్ స్వర్ణలత భాస్కర్ మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు

## మహిళల భద్రత పోలీసుల బాధ్యత



**చెన్నూర్, జూలై, 17 (జనం సాక్షి)** పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించి వసతి గృహంలో విద్యార్థులు మనస్థాపానికి గురై తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దని ఎస్ఐ శ్వేత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వసతి గృహాలలో కానీ పాఠశాలలో కానీ సరైన సదుపాయాలు లేకుంటే విద్యార్థినిలు మనస్థాపానికి గురై హాస్టల్ నుండి పారిపోవడం లేదా ఆత్మహత్య ప్రయత్నాలు చేయడం లాంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దని భవిష్యత్తును పాడు చేసుకోవద్దని ఒకవేళ ఇబ్బందులు కలిగితే తల్లిదండ్రులకు గాని ఉపాధ్యాయులకు గాని అందుబాటులో ఉన్న పోలీస్ షీ టీముకు గాని తెలియపరచి సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. అదేవి ధంగా విద్యార్థుల పట్ల హాస్టల్ పరివాహక ప్రాంతాలలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన మరియు ఎవరైనా తప్పుగా ప్రవర్తించిన పరిసర ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే 100కు సమాచారం అందించాలని తద్వారా వెంటనే అట్టి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతేకాకుండా వర్షాకాలం దృష్ట్యా వసతి గృప ామునందు పాఠశాల ఆవరణంలో అపరిశుభ్రత లోపించకుండా ఎవరికి వారే తగు జాగ్రత్తలు తీసుకున్నట్లయితే వ్యాధులు రాకుండా నివారించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో భక్తుల సందడి



**మహదేవపూర్ జూలై 17 (జనం సాక్షి).** దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరం తొలి ఏకాదశి సందర్భంగా భక్తులు కాళేశ్వరం పెద్ద ఎత్తున చేరుకొని గోదావరి త్రివేణి సంఘంలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు ఆలయంలో అభిషేకాలు కుంకుమ పూజలు నిర్వహించారు. తొలి ఏకాదశి సందర్భంగా గత మూడు రోజుల నుండి మహారాష్ట్ర చత్తీస్గడ్ ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల నుండి భక్తులు గోదావరి నదికి విచ్చేసి ఇన్నిసార్లు ఆచరిస్తున్నారు.

## ఆర్టీసీ డీలక్స్ మహిళా ప్రయాణికుల లక్కిడ్రా, బహుమతుల ప్రధానం



**వరంగల్ ఈస్ట్, జూలై 17 (జనం సాక్షి)** ఆర్టీసీ డీలక్స్ బస్సులలో ప్రయాణించిన మహిళా ప్రయాణికులకు లక్కీ డ్రా ద్వారా బహుమతులను అందజేస్తున్నట్లు వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను తెలిపారు. బుధవారం హన్మకొండ బస్టాండ్ లో హనుమకొండ -ఉప్పల్-హైదరాబాద్ రూట్ లో తిరిగే డీలక్స్ బస్సులకు సంబంధించి మహిళ ప్రయాణికుల లక్కీ డ్రా కార్యక్రమాన్ని హనుమకొండ డిపో మేనేజర్ భూక్యా ధరం సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ఎం పాల్గొని డ్రా తీసి విజేతలను ప్రకటించారు.ఇందులో కొత్తగూడెం కు చెందిన మండల రాజ్యం(ప్రథమ), వరంగల్ ఎస్బిహెచ్ కాలనీకి చెందిన ఎం ఊర్మిళ (ద్వితీయ), హనుమకొండ గుడిబండల్ కు చెందిన మౌనిక (తృతీయ)లు ఉన్నారు. అనంతరం ఆర్ఎం మాట్లాడుతూ డీల క్స్ బస్సులలో ప్రయాణిస్తున్న మహిళా ప్రయాణికులకు ప్రతినెల 1,16వ తేదీలలో ఈ గిఫ్ట్ స్కీం ద్వారా బహుమతులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. లక్కీడ్రాలో బహుమతి గెలుపొందిన మహిళా ప్రయాణికులు హనుమకొండ డిపోలో సంప్రదించి తమ బహుమతులను తీసుకెళ్లవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్స్ కే భాను కిరణ్, మాధవరావు, వరంగల్ -1డిపో మేనేజర్ వి మోహన్ రావు, వరంగల్-2 డిపో మేనేజర్ జి సురేష్, జనగామ డిపో మేనేజర్ వి జ్యోత్స్న , తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతి, మహబూబాబాద్ డిపో మేనేజర్ శివప్రసాద్, భూపాల్ పల్లి డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ, నర్సంపేట డిపో మేనేజర్ ప్రసన్నలక్ష్మి, పరకాల డిపో మేనేజర్ రవిచందర్, హనుమకొండ డిపోమెకానిక్ సూపర్వైజర్ వి చంద్రశేఖర్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె ఎస్ రావు తదితరులు పాల్గొన్నారు. బహుమతులను కాసం పుల్లయ్య క్లాత్ స్టోర్స్ వారి సౌజన్యంతో అందజేస్తున్నట్లు హనుమకొండ డిఎం భూక్యా ధరంసింగ్ తెలిపారు.

## జనహిత సేవా సమితి అన్నదానం



**బెల్లంపల్లి, జులై 17, (జనంసాక్షి )**బెల్లంపల్లి పట్టణంలో బుధవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 265వసారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని తెలిపారు. దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈరోజు 265వ సారి దాత మురుకూరి మొండయ్య జ్ఞాపకర్థం ఆయన కుమారులు జనహిత సేవా సమితి గౌరవ సలహాదారులు, జనహిత అన్నపూర్ణ శాశ్వత దాత మురుకూరి ధనలక్ష్మి - బాలాజీ, మురుకూరి శ్రీలక్ష్మి - బాలకిషన్ దంపతులు, బాలాజీ చికెన్ సెంటర్ బెల్లంపల్లి సహాయంతో యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని, ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని, అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మురుకూరి బాలాజీ, మురుకూరి బాలకిషన్, మురుకూరి మనస్విని, మురుకూరి సచిన్, జనహిత సేవా సమితి గౌరవ సలహాదారుడు కందుల రాజన్న, కార్యవర్గ సభ్యులు డోలి సుకుమార్, నిచ్చకోలా గురుస్వామి, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్ధిక సహాయం

**బచ్చన్నపేట జులై 17 ( జనం సాక్షి)**
బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన బండారి అజయ్ అనే యువకుడు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ 5000 రూపాయల ఆర్థికసహాయం అందించారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షుడు గుత్తి సిద్దిరాములు,మాజీ సర్పంచ్ వేముల వెంకట్, సీనియర్ నాయకులు తాటికొండ నర్సింహా చారీ, పిట్టల ఇస్తారీ, ఉపాధ్యక్షుడు కొంక కనకరాజు, యూత్ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, పిట్టల బిక్షపతి, బద్రి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## ఆపద్బాంధవుడులా ఆదుకుంటున్నసామాజికవేత కోడూరు శివకుమార్ గౌడ్

**బచ్చన్నపేట జూలై 17 ( జనం సాక్షి)**బచ్చన్నపేట మండలం కొన్నే గ్రా మంలో బండారు అజయ్ ఆనారో గ్యంతో మృతిచెందగా మృతుని కుటుం బాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి మనోధైర్యం చెప్పి వారి కుటుంబానికి అండగా ఉంటాను అని భరోసనిచ్చి అంత్యక్రియల గాను 5000 రూపా య ల సహాయం అందించిన సామాజిక వేత కోడూరు శివకుమార్ గౌడ్. ఈ కార్యక్రమంలో భద్రయ్య, శ్రీకాంత్ కురాము కనకయ్య పాసికంటి శ్రీశైలం కుందారపు దశరథ ఎండి ఇమ్రాన్ పసుల రమేష్ యం బాలస్వామి నగేష్ తేలు వెంకటేష్ అంబాలా అంజయ్య దాసారం కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామ అభివృద్ధికి నిధులు ఇవ్వండి

### ఎమ్మెల్యే ని కలిసిన దేగాం పిడిసి కమిటీ సభ్యులు



నిర్మల్ జిల్లా,బైంసా మండలంలోని దేగాం గ్రామస్తులు వి డి సి కమిటి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ను బుధవారం కలిశారు. దేగాం హైస్కూల్లో,ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రలతో కలిపి నాలుగు వందల మంది విద్యార్థులు ఉన్నారని తాగు నీటికి ఇబ్బంది ఎదురవుతుందని ఎమ్మెల్యేకు తెలపడంతో, వెంటనే బోరుబావి వేసేందుకు చర్యలు చేపట్టారు.అదే విధంగా గ్రామం లో రోడ్లు, ఇతరత్ర పనుల విషయమై చర్చించారు.సమావేశం లో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గంగారం, ఉపాధ్యక్షులు శివాజీ, బిజెపి మహిళా మోర్చా అసెంబ్లీ కో కన్వీనర్ లింగన్నతదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్యుని ఆదర్శాలకు అనుగుణంగా నడుచుకోవాలి

## ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్



**భైంసా జూలై 17 జనం సాక్షి** నిర్మల్ జిల్లా భైంసా ఓ,ఏకలవ్యుని ఆదర్శాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ సూచించారు. బుధవారం పట్టణంలోని నరసింహ నగర్ లో ఏకలవ్యుని జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గురువులను గౌరవించడం మన సం ప్రదాయమని గురువు ద్రోణాచార్యునికి తన బొటన వేలిని గురుదక్షిణగా ఇచ్చి చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఏకాగ్రతలో ఏకలవ్యుని మించి ఎవరు లేరన్నారు. ఆయన బాటలో పైనుంచి సన్మార్గంలో నడుచుకోవాలన్నారు. ఎరుకల సంఘ భవనానికి నిధులు ఇవ్వడంతో పాటు, ఏకలవ్య విగ్రహ ప్రతిష్టాపనకు తన వంతుగా సహకరిస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏకలవ్యుని పేరిట సంక్షేమ పథకాలుఅమలు చేస్తుందన్నారు.కార్యక్రమంలోస్థానిక కౌన్సిలర్ తోట విజయ్, నాయకులు సోలంకి భీమ్రావు, బిజెపి పట్టణ అధ్యక్షులు ఎనపోతుల మల్లేష్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు తాలోడ్ శ్రీనివాస్, డాక్టర్ రామకృష్ణ గౌడ్,ఎరుకల సంఘం నాయకులు శేషరావ్ తదితరులు పాల్గొన్నారు

# బీరన్న స్వామిని దర్శించుకున్న ప్రముఖులు



**వరంగల్ ఈస్ట్, జూలై 17 (జనం సాక్షి)** వరంగల్ నగరంలోని కాశిబుగ్గ బీరన్న గుడి దేవా లయం లో బుధవారం తొలి ఏకాదశి సందర్భంగా కురుమ కులస్తులు చేసినటువంటి వీరన్న బోనాల సందర్భంగా దేవాలయాన్ని ప్రముఖులు సందర్శించారు స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు 60 నుంచి 70 మంది మహిళలు వర్ష బోనాలతో గుడి ఆల యానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్ తో పాటు నాయకులు ఓని భాస్కర్, ఓసిటి అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి తోపాటు బీరన్న గుడి కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

# బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ



**భీమదేవరపల్లిబీజులై17(జనం సాక్షి)** భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో బుధవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కొత్తపల్లి గ్రామానికి చెందిన నాయిని రమ,పులి శ్రీధర్,లకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య, ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కొత్తకొండ దేవస్థానం మాజీ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, ఆదరి రవి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శిఖ బాబు, గ్రామ శాఖ మహిళా అధ్యక్షురాలు ఆదరి సప్న,డబ్బా శంకర్,పొన్నాల మధుసూదన్ రెడ్డి, కొంగల ఆది రెడ్డి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీను, దివాకర్ రెడ్డి ఉప్పల శివ రెడ్డి నాగిరెడ్డి ఆదరి చంద్రమౌళి మ్యాకల సది, రాజేష్,రాజయ్య, కుమార్,సన్నీ , సట్ల శ్రీలత, పాపమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం



**నూగూర్ వెంకటా పు రం జూలై 17(జనం సాక్షి ):-**ములుగు జిల్లా వెంకటాపురం మండలం లోని చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షుడు చిడెం సాయి తేజ పుట్టినరోజు సందర్భంగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. భద్రాచలం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారికీ 20 యూనిట్ల రక్తం ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా వెంకటాపురం వైస్ ఎంపిపి కాంగ్రెస్ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ పాల్గొని రక్తం దానం చేసిన డోనర్స్ కి సర్టిపికెట్లు, పండ్లు పంపిణి చేశారు. చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్, ఉపాధ్యక్షుడు చిడెం సాయి తేజ, రక్త దాన శిబిరంలో రక్తం దానం చేశారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి సయ్యద్ హుస్సేన్, రావుల నాని, గుండమళ్ళ మధు, రాచకొండ రాము, తదితరులు పాల్గొన్నారు.

# మొహర్రం సందర్బంగా షర్బత్ పంపిణీ



**బెల్లంపల్లి, జులై 17, (జనం సాక్షి )**బెల్లంపల్లి కాంటా చౌరస్తా వద్ద బుధవారం మొహర్రం పండుగ సందర్భంగా ఆటో డ్రైవర్ ముక్తార్ ఆధ్వర్యంలో పాల షర్బత్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బెల్లంపల్లి ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్, మంచిర్యాల జిల్లా ఆటో యూనియన్ల జేఏసీ అధ్యక్షుడు కట్ట రామ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ గత సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరము మొహర్రం పర్వదినాన బాబా తాజ్, హస్సేన్, హుస్సేన్ లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆటో డ్రైవర్లు ప్రయాణికులు ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రత్యేకంగా పేపర్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ఉన్నంత అధికారుల దృష్టికి తీసుకెళ్తూ ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మీడియా సోదరులకు ఆటో యూనియన్ లోపేతంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేయించి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పాల షర్బత్ పంపిణీ చేయించిన ఆటో డ్రైవర్ ముక్తర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ఎలుక ఆకాష్, ఆటో డ్రైవర్ అన్వర్, బబ్లు, గౌస్, మూను వెంకటేష్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



**భైంసా జూలై 17 జనం సాక్షి** నిర్మల్ జిల్లా, భైంసా తొలి ఏకాదశి సందర్భంగా ముధోల్ నియోజకవర్గంలోని ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి. ఉదయం నుంచే ప్రజలు దైవదర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. భైంసా పట్టణంలో విఠలేశ్వరుని భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టారు. మార్వాడి సంఘం ఆధ్వర్యంలో భైంసాలోని మార్వాడి గల్లిలోని రాధాకృష్ణ మందిర్ నుంచి గోశాల వరకు రాదే రాదే ప్రభాత్ భేరీ నిర్వహించారు. చిన్నారులకు విఠలేశ్వరుడు, రుక్మిణి, సంత్ తుకారాం, జ్ఞానేశ్వర్ మహారాజ్ వేషధారణతో మహిళలు, భక్తులు వీధుల్లో విఠల నామస్మరణతో భజనలు చేశారు.

# చేపల వల లో చిక్కుకున్న కొండ చిలువ



**కొత్తగూడ జులై 17 జనంసాక్షి** :మహబూ బాబాద్ జిల్లా కొత్తగూడ మండలం వేలుబెల్లి చెరువులో గత కొన్ని రోజులుగా కొండ చిలువ సంచారిస్తుండగా బుధవారం రోజున చేపల వల లో చిక్కి ఉండడం గమనించిన రైతులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించగా వల నుండి రక్షించిన అటవీ అధికారులు సుమారు గా 15 అడుగుల పొడవు ఉందని వరద నీటికి వచ్చినట్లుగా తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో దట్టమైన అటవీ ప్రాంతంలో వదిలేసిన అటవీశాఖ సిబ్బంది.కొండ చిలువ ను సురక్షితంగా కాపాడిన బీట్ ఆఫీసర్ సూరయ్య రాకేష్ వర్మ.ఎనిమల్ ట్రాకర్ శివ కృష్ణ లను అభినందించిన అటవీ శాఖ అధికారులు.

# రైతు వేదిక లో రుణమాఫీ సంబరాలు

## నేడు లక్ష లోపు రుణాలు మాఫీ ప్రారంభం

**మహా ముత్తారం జులై 17 (జనం సాక్షి)** రేపు అనగా తేది 18.07.2024 న మధ్యాహ్నం 3 గంటలకు మహా ముత్తారం మండలంలోనిబోర్లగూడెం గ్రామంలో ఉన్న రైతువేధికా లో గౌరవ ముఖ్య మంత్రి వర్యులు గారిచే నేరుగా రుణమాఫీ లాంచనంగా ప్రారంభము మరియులబ్ధిదారులతోముఖాముఖిమాట్లాడుతారు.రైతు వేదిఎమ్మెల్వారారైతులుఈకార్యక్రమాన్ని వీక్షించొచ్చు మరియు వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య శ్రవణమాధ్యమం )ద్వారారుణ మాఫీరై తుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేయడం జరుగుతుంది. బుధవారం వ్యవసా యశాఖ అధికారులుఒకప్రకటనలోతెలిపారు.రుణమాఫీడబ్బులువిడుదలైనరోజునే రైతు వేదికల్లో రుణమాఫీలబ్ధిదారులతో సంబరాలు జరుపుకోవాల నివ్యవసా యశాఖవా రుతెలిపా రు.ఇట్టికార్యక్రమంలోఅభ్యుదయరైతులు,బ్యాంకుప్రతినిధులు ,మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, ప్రజాప్రతినిధులుఈసంబరాల్లోపాల్గొంటారు.కావునరైతులుతప్పనిసరిగాఅధికసంఖ్యలోఇట్టికార్యక్రవ వానికి హాజరుకావాలని వ్యవసాయ శాఖ వారు తెలిపారు.

# ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆర్ఎంపీల కృతజ్ఞతలు



**భైంసా జూలై 17 జనం సాక్షి** నిర్మల్ జిల్లా, ప్రభుత్వం ఆర్ఎంపీలకు శిక్షణపై సానుకూల స్పందించిన పట్ల ఆర్ఎంపీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు, సందర్భంగా భైంసా మండల కేంద్రంలో నిర్వహించిన ఆర్ఎంపీల సమావేశంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు, త్వరలోనే ప్రక్రియను వేగవంతం చేసి గ్రామీణ వైద్యులను ఆదుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు, శిక్షణతో పాటు, సర్టిఫికెట్లను అందు చేసి ఉపాధి కల్పించాలని కోరారు, ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మోహన్, కార్యదర్శి సాగర్, భైంసా మండల అధ్యక్షులు కదా మ అర్జున్ పటేల్, ఉపాధ్యక్షులు ఏ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి స్కిల్ కాంపిటీషన్ లో ద్వితీయ బహుమతి పొందిన ఏటూరునాగారం ఐటిఐ విద్యార్థులు



**ఏటూరునాగారం,జులై 17(జనంసాక్షి)** .హైద రాబాద్ నందు ప్రావీణ్య స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన రాష్ట్రస్థాయి స్కిల్ కాంపిటీషన్ లో, ఐటిఐ ఏటూరునాగారం విద్యార్థులు ఎలక్ట్రీషియన్ ట్రేడ్ నందు సాయికుమార్, వెంకటేష్, సిద్ధార్థ్, స్వామి, సాయికుమార్, చరణ్ కుమార్, మెకానికల్ ట్రేడ్ నందు శశి కుమార్, ప్రవీణ్, సందీప్, శ్రీ తేజ, రమేష్ ద్వితీయ బహుమతి గెలుపొందున్నారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్రస్థాయి నుంచి 8 ఐటిఐలు పాల్గొ న్నాయి, ద్వితీయ బహుమతి గా విద్యార్థులు 20వేల నగదు అందుకున్నారు. ఈ కార్యక్ర మంలో విద్యార్థులతో పాటు ప్రిన్సిపాల్ పి వెంకటేశ్వరరావు మరియు ఏటిఓ వావిలాల మువీన్ కుమార్ పాల్గొన్నారని ప్రిన్సిపాల్ తెలిపారు.

# రైతు రుణమాఫీ విజయోత్సవాలను

## విజయవంతం చేయండి



**టేకుమట్ల. జూలై17(జనంసాక్షి)** మండలంలోని రైతు వేదికలలో రైతులు రైతు రుణమాఫీ విజయోత్సవాలను ఘనంగా నిర్వహించుకుని సంబరాలు జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరవుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఒకే కాలంలో రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం నేడు రైతులకు రుణమాఫీ ప్రక్రియను మొదలుపెట్టి రుణమాఫీని చేస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు చిత్రపటాలకు మధ్యాహ్నం 3 గంటలకు పాలాభిషేకం చేయడం జరుగుతుంది.కావునా టేకుమట్ల మండల రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తూ అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నాలని కోరారు.

# ఫోటో గ్రాఫర్ల పోష్టర్లు విడుదల



**ఖానాపూర్ జూలై 17 (జనంసాక్షి)**తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ట్రేడ్ ఎక్స్పో పోస్టర్లను నిర్మల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అయిట్ల ప్రవీణ్ కుమార్, చింతామణి శ్రీనివాస కృష్ణులు విడుదల చేశారు. బుధవారం పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో నిర్వహించనున్న ఎక్స్పో కార్యక్రమ సదవకాశాన్ని జిల్లా వ్యాప్తంగా ఫోటో మరియు వీడియో గ్రాఫర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎక్స్పో కార్యక్రమం ఈనెల 26, 27, 28వ తేదీలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్ పడిగల కాశీనాథ్, జిల్లా కుటుంబ భరోసా ఇన్చార్జి బాంబే స్టూడియో గంగాధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సగ్గం వంశీ, ఖానాపూర్ మండల శాఖ అధ్యక్షుడు గుగ్గిల్ల ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు పెద్ది నరసయ్య, కోశాధికారి జంజిరాల రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలిగేటి మల్లేష్, కోర్ కమిటీ అధ్యక్షుడు లవకుమార్, దోనగంటి శ్రీనివాస్, తలారి సాయికుమార్, సత్యం, గౌరీకర్ రాజు, పులి శ్రీనివాస్, కాశవేణి నాగరాజు, ఈసారపు నవీన్, మధిర సతీష్, రామ్మతుల నవీన్, సుమన్, శ్రీకాంత్, మామిడాల నవీన్, గాండ్ల రాజశేఖర్, ముజాహిద్, గుమ్ముల రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

# కన్నాల రైతు వేదికను సందర్శించిన

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్



**బెల్లంపల్లి, జూలై 17, (జనంసాక్షి)**బెల్లంపల్లి మండలంలోని కన్నాల రైతువేదికను బుధవారం బెల్లంపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారు కురి రామచందర్ సందర్శిం చారు. నేటి సాయంత్రం 4:00 గంటలకు బెల్లంపల్లిమండలం కన్నాల రైతు వేదికలో రైతు రుణమాఫీ పథకంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో రైతులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొంటారని, రుణమాఫీ పొందిన రైతులతో సంబరాలు జరుపుకోనున్నారని, ఇట్టి కార్యక్రమంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పాల్గొంటారని ఆయన వివరించారు. ఆయన వెంట బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగతి సత్యనారాయణ, ముత్తెం భూమయ్య, బెల్లంపల్లి అధికార ప్రతినిధి బత్తుల రవి, ఏబిది సురేష్, మాజీ వైస్ ఎంపీపీ సంధ్యలమల్లేష్, తోకల మల్లేష్ తదితరులు ఉన్నారు.

## ప్రమాదంలో గాయపడ్డ పారిశుద్ధ్య కార్మికునికి ఆర్థిక సాయం



**బెల్లంపల్లి, జూలై 17, (జనంసాక్షి)**బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం ఆవడం గ్రామ పంచా యతీ పారిశుధ్య కార్మికుడు వెలగ టూరి లక్ష్మణ్ ప్రమాదానికి గురై కాలు విరగడంతో చికిత్సకు డబ్బులు లేక అల్లాడుతున్న విషయాన్ని తెలు సుకున్న నెన్నెల కోవిడ్ వాలంటీర్స్ బృందం రెండు రోజుల్లో రూపా యలు 19051 రూపాయలు విరా ళాలు జమచేసి బుధవారం బాధిత కుటుంబానికి అందజేశారు. కోసం అందిన విరాళాలు మొత్తం ? 19,051/- (అక్షరాల పందొమ్మిది వేల యాభై ఒక్క రూపాయలు) అందరి తరపున బుధవారం కరీంనగర్ లోని ఆరోగ్య హాస్పటల్ లో బాధిత కుటుంబానికి మీ అందరి పక్షాన అందజేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోవిడ్ వాలంటీర్స్ సోపతి వెల్ఫేర్ సొసైటీ జైపూర్ సభ్యులు నీలాల శ్రీనివాస్, మల్లేష్ లు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**రామకృష్ణాపూర్, జూలై 17, ((జనంసాక్షి)** : క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీనివాస్ నగర్ లో నివాసం ఉండే నిరుపేద కొండ శోభన్ బాబు తీవ్ర అనారోగ్యంతో 12 రోజుల క్రితం మృతి చెందాడు. ఈ విషయం పద్మశాలి సంఘం వారికి తెలిసిన వెంటనే, సంఘం వాట్సాప్ గ్రూపులో వీరి విషయాన్ని తెలుపగా, పద్మశాలి కుల బాంధవులు స్పందించి వారికి తోచిన సహాయం గా ఏడు వేల ఐదు వందల రూపాయలు జమ చేశారు. పోగుచేసిన రూపాయలను వారి కుమారుడు, భార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వనం సత్యనారాయణ, జనరల్ సెక్రటరీ ఆడెపు తిరుపతి,ఉపాధ్యక్షులు అక్కిపెల్లి సమ్మన్న, కోశాధికారి వేముల వెంకటేశం, స్టీరింగ్ కమిటీ సభ్యులు బూర సారంగపాణి, జాయింట్ సెక్రటరీ వేముల అశోక్, గాజుల రాజేష్ ఖన్నా, గోనె లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ సంబరాల్లో పాల్గొనండి

నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్



**బెల్లంపల్లి, జూలై 17, (జనంసాక్షి)**రైతు రుణమాఫీ సంబ రాల్లో రైతులు పాల్గొని విజయవంతం చేయాలని బెల్లం పల్లి నియోజ కవర్గం నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్ పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం నేటి నుంచి లక్ష లోపు రుణాలు మాఫీ చేస్తు దన్నారు. నేటి మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా రుణమాఫీ లాంచనంగా ప్రారంభించి లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడుతారని తెలిపారు. నెన్నెల మండల చిత్తాపూర్ రైతువేదిక ద్వారా రైతులు ఈ కార్యక్రమాన్ని వీక్షించొచ్చని, వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య శ్రవణ మాధ్యమం ) ద్వారా రుణమాఫీ రైతుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. రుణమాఫీ డబ్బులు విడుదలైన రోజునే రైతు వేదికల్లో రుణమాఫీ లబ్ధిదారు లతో సంబరాలు జరుపుతామన్నారు. ఇట్టి కార్యక్రమంలో అభ్యుదయ రైతులు, బ్యాంకు ప్రతినిధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు,ప్రజాప్రతినిధులు ఈ సంబరాల్లో పాల్గొంటారని, రైతులు తప్పనిసరిగా అధిక సంఖ్యలో ఇట్టి కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## రైతు వేదిక లో రుణమాఫీ సంబరాలు

### నేటి నుండి లక్ష లోపు రుణాలు మాఫీ ప్రారంభం

**ములుగు ప్రతినిధి,జూలై 17(జనంసాక్షి).**తేది 18.07 .2024 న మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్య మంత్రి చే నేరుగా రుణమాఫీ లాంచనంగా ప్రారంభము మరియు లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడుతారు."రైతు వేదిక" ద్వారా రైతులు ఈ కార్యక్రమాన్ని వీక్షించొచ్చు మరియు వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య శ్రవణ మాధ్యమం ) ద్వారా రుణమాఫీ రైతుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేయడం జరుగుతుంది.ఏటూరునాగారం డివిజన్ లో మంగపేట, కన్నాయిగూడెం, గోవిందరావుపేట, తాడ్వాయి, పేరూరు, పాత్రపురం రైతువేదికలలో రైతులు ఈ కార్యక్రమం లో పాల్గొనవచ్చు.ఏటూరునాగారం రైతులు పరిమిత సంఖ్యలో ఐటిడిఏ లో హాజరు కావచ్చు. రుణమాఫీ డబ్బులు విడుదలైన రోజునే రైతు వేదికల్లో రుణమాఫీ లబ్ధిదారులతో సంబరాలు జరుపుకోనున్నారు. ఇట్టి కార్యక్రమంలో అభ్యుదయ రైతులు, పిఏసిఎస్ అధ్యక్షులు, సీఈఓ లు, బ్యాంకు ప్రతినిధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, ప్రజాప్రతినిధులు ఈ సంబరాల్లో పాల్గొంటారు.కావున రైతులు తప్పనిసరిగా అధిక సంఖ్య లో ఈ కార్యక్రమానికి హాజరుకావాలనిఏటూరునాగారం సహాయ వ్యవసాయ సంచాలకులు తెలిపారు.

## శాంతినగర్ గ్రామంలో ప్రాథమిక

## పాఠశాల ఏర్పాటు చేయాలి

### సిపిఐఎం ఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్



**చిట్యాల జూలై 17 (జనంసాక్షి)** మండలంలోని కైలాపూర్ శివారు శాంతినగర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేసి, అంగన్వాడి పర్మనెంట్ బిల్డింగ్ ను నిర్మించాలని సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్, వీసీకే పార్టీ ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ అంబాల అనిల్ అన్నారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కైలాపూర్ శివారు శాంతినగర్లో నివసిస్తున్న పేద కుటుంబాల పిల్లలకు చదువుకోవడానికి బడి లేక ఐదు కిలోమీటర్లు ఉన్న టేకుమట్ల, ఐదు కిలోమీటర్ల చిట్యాల పాఠశాలకు వెళ్లడం జరుగుతుందని ప్రభుత్వాలు మారిన, ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయలేకపోతున్నారని జిల్లా కలెక్టర్, నియోజకవర్గ ఎమ్మెల్యే స్పందించి శాంతినగర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడి పర్మనెంట్ బిల్డింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు చేరిపెల్లి విజయ్, పర్లపెల్లి శ్రీకాంత్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భారత్ వికాస్ పరిషత్ నగర కార్యవర్గ సమావేశం

**వరంగల్ ఈస్ట్, జూలై 17 (జనం సాక్షి)** భారత్ వికాస్ పరిషత్ హన్మకొండ ( ఓరుగల్లు ) శాఖ ఆధ్వర్యంలో బృందగీతాల పోటీలు నిర్వహిస్తున్నట్లు అ శాఖ అధ్యక్షులు డా: సుధీర్ కుమార్ అన్నారు. బుధవారం నాడు హంటర్ రోడ్ లోని అవంతి హై స్కూల్ లో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బి వి పి తెలంగాణ ప్రాంత ఆదేశానుసరం ఆగస్టు రెండో వారం లోపు జాతీయ బృంద గీతాల పోటీలను నిర్వహించి పాల్గొన్న పాఠశాల లకు బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ఆగస్టు చివరి వారంలో భారత్ కోజనో కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు బి వి పి కార్యదర్శి కే. సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తితో పాటు వివిధ అంశాలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో చంచల్ అగర్వాల్, గోవిందరాజులు, కన్వీనర్లు కమల మనోహర్ రావు,వివేకానంద, బి. యన్. రెడ్డి,రామారావు, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

